RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 280 పేజీలు - 05 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

శుక్రవారం14 జూన్ 2024

# మనల్ని ఎవరూ ఏమీ చేయలేరు.!



ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జూన్ 13: మనల్ని ఎవ్వరూ ఏం చేయలేరు.. మహా అయితే 4 కేసులు పెట్టగలుగుతారు.. అంతకు మించి వాళ్లు ఏంచేయగలుగుతారు? అని ప్రశ్నించారు ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..వైసీపీ ఎమ్మెల్సీలతో తన క్యాంపు కార్యాలయంలో సమావేశమైన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జరిగిన పరిస్థితులన్నీ మీకు తెలుసు. ఈ ఫలితాలు చూసి మీరు నిబ్బరాన్ని కోల్పోవాల్సిన అవసరం లేదు. గడచిన ఐదేళ్ల కాలంలో గత చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా మేనిఫెస్టోలో చెప్పినట్టుగా ఏకంగా 99శాతం వాగ్దానాలు అమలు చేశాం. ఏపీ చరిత్రలో కాని, దేశంలోకాని ఎప్పుడూ ఇలా జరగలేదు. మేనిఫెస్టోను బైబిల్లా, ఖురాన్లా, భగవద్గీతలా ఒక పవిత్రగ్రంథంలా భావించి అమలు చేశాం. మేనిఫెస్టోను చూపించి.. ప్రతి అక్కచెల్లెమ్మల ఆశీస్సులు తీసుకుంటూ.. ఇది అమలు జరిగిందా? లేదా? అని అడిగి మరీ టిక్ పెట్టించాం. ఏ రోజూ ఈ మాదిరిగా చేసిన పరిస్థితులు లేవు. చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. **మిగతాది 2లో...**

# తిరుమల నుంచే రాష్ట్రంలో ప్రక్షాళన మొదలు పెడతా..!

**-టీటీడీని ప్రక్షాళన చేస్తాం...**
**తిరుమల పవిత్రను కాపాడతాం.**
**-తిరుమలలో గోవింద నామస్మరణం తప్ప మరో మాట వినిపించకూడదు.**
**-స్వార్థ ప్రయోజనాల కోసం తిరుమలను గత పాలకులు అపవిత్రం చేశారు.**
**-ప్రజలకు మంచి చేసే శక్తిని ఇవ్వాలని శ్రీవారిని కోరుకున్నా.**
**-రాష్ట్రంలో ప్రజాపాలన ప్రారంభమైంది...**
**ప్రజలంతా భాగస్వామ్యం వహించాలి.**
**-ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు.**



ఆంధ్ర ప్రగతితిరుమల/తిరుపతి జూన్ 13: రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం నుండే ప్రక్షాళన మొదలుపెడతామని...తిరుమలలో ఓం నమో వెంకటేశాయా, గోవింద నామస్మరణ తప్ప మరో నినాదమే వినపడకుండా చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత పాలకుల హయాంలో తిరుమల కొండపైకి గంజాయితో పాటు నాన్ వెజ్, మద్యం తీసుకొచ్చి పవిత్రమైన తిరుమలను అపవిత్రం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఉదయం వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తిరుచానారు అమ్మవారిని కూడా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకముందు కొండపైన మీడియాతో చంద్రబాబు నాయుడు మాట్లాడారు. **మిగతాది 2లో...**

# మెగా వర్సెస్ అల్లు..

**చెదిరిన బావ బావమరిది బంధం.!**



# హామీల పై తొలి సంతకం చేసిన సీఎం చంద్రబాబు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 13:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు కొద్దిసేపటి క్రితమే బాధ్యతలు స్వీకరించారు. భారీ కాన్వాయ్ తో వెలగపూడిలోని సచివాలయానికి సతీమణితో వచ్చిన చంద్రబాబు సరిగ్గా సాయంత్రం 4.41నిమిషాలకు సీఎం కుర్చీలో కూర్చొని బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు చేపట్టిందే తడవుగా మొదటిగా మెగా డీఎస్సీ ఫైలుపై సంతకం చేశారు చంద్రబాబు.



4లో

# వైజాగ్ లో ఆర్బిఐ ప్రాంతీయ కార్యాలయం.



ఆంధ్ర ప్రగతి విశాఖ పట్నం జూన్ 13:
విశాఖపట్నంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. నగరంలోని వి ఎం ఆర్ డి ఏ భవనంలో ఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆర్బీఐ అధికారులుభావిస్తున్నారు. ఆ భవనంలోని ఐదో అంతస్తును కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున ను ఆర్బీఐ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్ కోరారు. కాగా ప్రతి రాష్ట్రంలో ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయం ఉంటుంది. దీంతో రాష్ట్రంలోనూ ఈ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు.

# బావ కళ్ళల్లో ఆనందం కోసం..
# బాలయ్య త్యాగం..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 13:
నందమూరి బాలకృష్ణ.. అన్న ఎన్టీఆర్ కుమారుడు.. చంద్రబాబు నాయుడు బామ్మర్ది కమ్ వియ్యంకుడు. ఒక మాజీ సీఎం కుమారుడు.. ప్రస్తుత సీఎం య్యంకుడు..మాజీ కేంద్ర మంత్రి తమ్ముడు. అన్ని ఉన్నా అణిగిమణిగి ఉండటం బాలయ్య మార్క్ స్టైల్ అని సర్ది చెప్పుకుంటున్నా.. ఆయనకు మంత్రి పదవి దక్కకపోవడంపై లోలోన కుమిలిపోతున్నారు ఆయన అభిమానులు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు తనయుడిగా తెలుగు దేశం పార్టీ విజయం కోసం ఎంతో కృషి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు.అంతేకాదు మూడు సార్లు ఎమ్మెల్యేగా హాట్రిక్ విజయం సాధించిన బాలయ్య కు మంత్రి పదవి దక్కకపోవడంపై ఆయన అభిమానులు చంద్రబాబు తీరుపై కోసంగా ఉన్నారు. బాలయ్య తెలుగుదేశం పార్టీ విజయం కోసం ఎంతో కృషి చేశారు. 2012లో జరిగిన యువగర్జన సహా పార్టీకి



సంబంధించిన ఎన్నో కార్యక్రమాలతో పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. మొన్నటి ఎన్నికల్లో బస్సు యాత్ర ద్వారా పార్టీ విజయం కోసం ఎంతో కృషి చేసిన మా బాలయ్య కి ఆమాత్య పదవి ఇవ్వకుండా దారుణంగా మోసం చేసారని ఆయన అభిమానులు వాపోతున్నారు. కానీ బాలయ్య మాత్రం తనకు మంత్రి పదవి ఇవ్వకపోయినా.. ఎందుకు ఇవ్వలేదని ఆయన అడగడు. అది బాలయ్య బలహీనత అని చెబుతున్నారు.మొత్తంగా బావ కళ్లలో ఆనందం కోసం.. అల్లుడును ఖుషీ చేయడం కోసమే బాలయ్య ఎలాంటి మంత్రి పదవి తీసుకోలేదనే టాక్ వినిపిస్తోంది. పదవి సహా దేని కోసం తాపత్రయ పడే మనస్తత్వం బాలయ్యది కాదు. ఏదైనా తన కాళ్ల దగ్గరకు రావాలని.. తాను మాత్రం పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని ఆయన అభిమానులు చెప్పుకుంటున్నారు. బాలయ్య బాబు నాకు ఇది కావాలని డిమాండ్ చెయ్యడు. అడగడు అది ఆయన బలహీనత అంటున్నారు ఆయన ఫ్యాన్స్.మొత్తంగా అన్నగారి టైమ్ లోనే ఎమ్మెల్యే, మంత్రి పదవి దక్కే అవకాశం ఉన్నా తీసుకోలేదు. ఏది ఏమైనా పదవులు అధికారం కావాలని కోరుకునే వ్యక్తి మా బాలయ్య కాదు అంటున్నారు. తండ్రి ఒకప్పటి ముఖ్యమంత్రి, అక్క మాజీ కేంద్ర మంత్రి, అన్న హరి కృష్ణ కూడా ఒకప్పుడు రాష్ట్ర మంత్రిగా పనిచేసారు.

**మిగతాది 2లో...**



# జాతీయ భద్రతాసలహాదారుగా మరోసారి అజిత్ దోవల్ నియామకం

ఆంధ్ర ప్రగతి జూన్ 13 :
జాతీయ భద్రతాసలహాదారుగా మరోసారి అజిత్ దోవల్‌ను నియమించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ భద్రతాసలహాదారుగా ఆయనకు అవకాశం ఇవ్వడం ఇది మూడోసారి. అలాగే, ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీగా పీకే మిశ్రాకు మరోసారి అవకాశమిచ్చినట్లు తెలిపింది. జూన్ 10వ తేదీ నుంచి ఆయన బాధ్యతల్లో ఉన్నారని ఈరోజు వెల్లడించింది. ప్రధాని సలహాదారులుగా అమిత్ ఖరే, తరుణ్ కపూర్‌లను నియమించినట్లు పేర్కొంది.

# తిరుమల నుంచే రాష్ట్రంలో ప్రక్షాళన మొదలు పెడతా..!

*(మొదటి పేజీ తరువాయి)*

"మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చారు. 93 శాతం స్ట్రైక్ రేట్ ఎప్పుడూ దేశ, రాష్ట్ర చరిత్రలో రాలేదు. నేను ఏ సంకల్పం తీసుకన్నా వెంకటేశ్వరస్వామిని తలచుకుని ముందకు వెళ్తా. చిన్నతనంలో కూడా దేవుడికి మొక్కలు తీర్చుకోవడానికి నడిచివచ్చేవాళ్లం. ఆయన ఆశీస్సులతో అంచలంచలుగా నేను ఎదిగి, రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడం, దేశ రాజకీయాల్లో పాత్ర పోషించాను. 2003లో వెంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి వస్తుంటే క్లేమోర్ మైన్స్ పేలాయి...అప్పుడు ఆ ఏడుకొండలవారే నన్ను బతికించారు. ఆయన సేవకు వచ్చి చనిపోతే అపవాదు వస్తుందనో, నా వల్ల ఈ రాష్ట్రానికి..తెలుగుజాతికి ఇంకా మంచి చేయాలన్న ఆశీస్సులతోనో ప్రాణభిక్ష పెట్టారు. తిరుపతిలో అన్నదాన కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. నా మనవడు దేవాన్ష్ ప్రతి పుట్టినరోజు నాడు అన్నదానానికి విరాళం అందిస్తున్నా. నేను ఎక్కువగా పూజలు చేయకపోయినా పవిత్రమైన మనసుతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దేవుడ్ని ఒకటే కోరుకుంటా." అని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచంలోనే భారతదేశం అగ్రస్థానంలో ఉండాలి..అందులో తెలుగుజాతి అగ్రస్థానం ఉండాలి. సంపద సృష్టించడం ఎంత ముఖ్యమో..సృష్టించిన సంపద పేదవారికి అందడం అంతే ముఖ్యం. సంపద కొంతమందికే పరిమితం కాకుండా పేదరికం లేని సమాజంగా మారాలి. పేదరికం లేని రాష్ట్రం, జిల్లాగా మారినప్పుడే మెరుగైన జీవన ప్రమాణాలతో ప్రజలు ముందుకెళ్తారు. ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు తగ్గించాలి..ఇది ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలతో సాధ్యం అవుతుంది. 1995లో సీబీఎన్ పాలన ప్రారంభమైంది. అంతక ముందు సచివాలయానికే పరిమితమైన పరిపాలన ప్రజల మధ్యన జరిగింది. ఆరోజు చేసిన అభివృద్ధితో వచ్చిన ఫలాలు చూసి ప్రపంచాధినేతలంతా హైదరాబాద్ రావడానికి ప్రయత్నించారు. జరిగిన మంచిని ప్రపంచమంతా గుర్తిచ్చింది...ఆ గుర్తింపునే మేము తీసుకొచ్చాం. దేశానికి అతిపెద్ద సంపద కుటుంబ వ్యవస్థ. కుటుంబ వ్యవస్థలో ఎనర్జీ రీఛార్జ్ తో పాటు, భద్రత, ఆనందం, బాధలను పంచుకునే భాగస్వాములుగా ఉంటారు. నేను జైల్లో ఉన్నప్పుడు నాకు అండగా కుటుంబం నిలబడింది. జైల్లో కలవడానికి కుటుంబ సభ్యులకు వారానికి రెండు సార్లు మాత్రమే కలవనిచ్చారు. భారతదేశంలోని కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. వెంకటేశ్వరస్వామి కలియుగ దేవుడు...మా ఇంటి ఇలవేల్పు దైవం. బ్రహ్మోత్సవాల సమయంలో ఒక్కపొద్దుతో నిష్ఠగా పూజలు చేసిన తర్వాతే మధ్యాహ్నం భోజనం చేసేవాళ్లం...ఈ సంస్కృతి చిత్తూరు జిల్లాలో చాలా కుటుంబాల్లో ఉండేది. కలియుగం దైవం వెంకటేశ్వరస్వామిని ఒక్కసారైనా దర్శించుకోవాలని అనుకుంటారు. ఎన్నిసార్లు వచ్చినా మళ్లీ రావాలని కోరుకుంటారు. ప్రపంచంలో మనదేశం ముందుండాలి...అందులో తెలుగుజాతి అగ్రస్థానంలో ఉండాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు. "పేదరికం లేని సమాజాన్ని స్థాపించేందుకు నాకు శక్తిసామర్థ్యాన్ని ఇవ్వాలని వెంకటేశ్వరస్వామిని కోరుకున్నా. సంపద లేనప్పుడు...సృష్టించడం కోసం రెండవ తరం ఆర్థిక సంస్కరణలు నేను తీసుకొచ్చాను. సంస్కరణలతో బ్రహ్మాండమైన రోడ్లు వచ్చాయి. దేశంలో మొదటి నేషనల్ హైవే నెల్లూరు-చెన్నైకు ఏర్పాటైంది. అది విజయవంతమవడంతో నాటి ప్రధాని వాజ్ పేయ్ దేశమంతా అమలు చేశారు..ఈ విధానం జిల్లాలకు కూడా విస్తరించింది. ఫోన్ అన్నం పెడుతుందా అన్నారు...కానీ ఇప్పుడు నిత్యవసర వస్తువైంది...ఆయుధమైంది. వర్చువల్ వర్క్ కు కూడా పనికొస్తోంది." అని సీఎం చంద్రబాబు అన్నారు. "పరదాలు కట్టడం అధికారులకు అలవాటైంది. జనాలు కలవకుండా కర్ఫ్యూ పెట్టారు..ఇలాంటి సంస్కృతి చూస్తే బాధేస్తోంది. పాలనలో కక్ష సాధింపు చర్యలు ఉండకూడదు...కానీ తప్పు చేసిన వారికి శిక్ష వేయకపోతే దేవుడు కూడా సహకరించరు. మంచివారిని కాపాడుకోవాలి...చెడు వ్యక్తులను శిక్షించి సమాజాన్ని కాపాడాలి. నా జీవితంలో నా కుటుంబానికి ఏమీ ఇవ్వాల్సిన అవసరం లేదు. 35 ఏళ్ల క్రితమే చిన్న వ్యాపారం స్థాపించి పెట్టి నా కుటుంబం రాజకీయాలపై ఆధారపడకుండా చేశాను. నా జీవితంలో కుటుంబానికి ఎక్కువ సమయం కూడా ఇవ్వలేదు. ఇప్పుడు కుటుంబానికి సమయం ఇస్తా. ఆదరించిన ప్రజలకు రుణపడి ఉంటా. మొన్నటి ఎన్నికల్లో ప్రజలను భయపెట్టారు. నాకు ప్రజలపై అపారమైన నమ్మకం, గౌరవం ఉంది. ప్రజలు గెలవాలి...రాష్ట్రం నిలవాలి...తెలుగువారు ఎక్కడున్నా తమ బాధ్యత నిర్వర్తించాలని కోరుతున్నా. ప్రజలు గెలిచారు...రాష్ట్రాన్ని నిలబెట్టారు...ప్రజలను గౌరవించాల్సిన బాధ్యత మాపై ఉంది. నేను ఏ ఒక్కరి వ్యక్తిని కాదు...అందరి వాడిని. ఐదుకోట్ల ప్రజలకు చెందిన వ్యక్తిని." అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కొందరు మీడియా ప్రతినిధులు కూడా ప్రజాస్వామ్యం కోసం పోరాడి కోర్టుల చుట్టూ తిరిగారు. వాస్తవాలు చెప్పలేని దుస్థితి అనుభవించారు. నాయకులు, కార్యకర్తలు విపరీతమైన క్షోభ అనుభవించారు. శనివారం వస్తే ఎప్పుడు ఎవరి ఇంటిపైకి ప్రొక్లెయిన్ వస్తుందో...41ఏ నోటీసులిస్తారో భయపడే పరిస్థితి కల్పించారు. కానీ ఇప్పుడు చెట్లు నరకడం, పరదాలు కట్టడం, ప్రొక్లెయిన్ పంపడాలు ఉండవు. రాష్ట్రంలో ఇక ప్రజా పాలన ప్రారంభమైంది. ఉద్యోగులు కూడా ఇబ్బంది పడ్డారు. ప్రజలు కూడా అన్యాయం జరిగిందని చెప్పుకోవడానికి ఇబ్బంది పడ్డారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని నాపై నమ్మకం పెట్టుకున్నారు...ఆ నమ్మకాన్ని నేను నిరూపించుకోవాలి. ఐదేళ్లలో జరిగిన విధ్వంసంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. తిరిగి పునర్నిర్మించుకోవాలి. పాలనలో రాగద్వేషాలకు తావు లేదు. ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి ప్రభుత్వంలో భాగం కావాలి. 2047 నాటికి దేశం ప్రపంచంలోనే నెంబర్-1 గా ఉంటుంది. ఏ దేశానికి వెళ్లినా భారతీయులు ఖచ్చితంగా ఉంటారు...అందులో తెలుగువారు ఎక్కువగా ఉంటారు. టెక్నాలజీ, ఐటీని అందిపుచ్చుకుని అంచలంచలుగా ఎదిగి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దాకా వచ్చాం. రాబోయే రోజుల్లో కార్పొరేట్ గవర్నెన్స్, పబ్లిక్ గవర్నెన్స్ లో భారతీయులు రాణిస్తారు. సర్వీస్ ఎకానమీలో భారతీయుల సేవలు ప్రపంచానికి అవసరం ఉంటుంది. 2047 నాటికి నాటికి తెలుగుజాతి నెంబర్-1గా ఉంటుంది." అని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. "రాష్ట్రంలో పేదరిక నిర్మూలన చేయాల్సి ఉంది. ఆంధ్రపదేశ్ తో పాటు తెలంగాణ కూడా బాగుండాలి. తెలుగుజాతికి నేను పెద్దగా ఉంటా. విభజన జరిగినప్పుడు హైదరాబాద్ తెలంగాణకు వెళ్లింది...కష్టపడి ఏపీకి మంచి నగరం నిర్మించి అభివృద్ధి చేసి రుణం తీర్చుకోవాలనుకున్నా. అందుకే అమరావతి, పోలవరం ప్రారంభిస్తే అవి రెండూ గత ప్రభుత్వంలో పడకేశాయి, అమరావతి విధ్వంసం పాలైంది...ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే జీవనాడి పోలవార్ని గోదావరిలో కలిపారు, ప్రజలు, ఎన్డీయే కార్యకర్తల ఆరోగ్యంతో బాగుండాలి...నేను అనుకున్న సంకల్పం ముందుకు వెళ్లేలా దేవుడు ఆశీర్వదించాలి. తిరుమల పవిత్రమైన దివ్యక్షేత్రం...ఈ దివ్య క్షేత్రాన్ని అపవిత్రం చేయడం భావ్యం కాదు. ప్రసాదాల నాణ్యత లేకుండా, శుభ్రం లేకుండా తిలోదకాలు తెచ్చారు. ఓం నమో వెంకటేశాయా...గోవింద నామస్మరణ తప్ప మరో మరో నినాదం కొండపై ఉండకూడదు. మొత్తం ప్రక్షాళన చేసి ప్రపంచమంతా అభినందించేలా టీటీడీని తీర్చిదిద్దుతాం. దొంగలే దొంగ దొంగ అంటూ అటెన్షన్ డైవర్షన్ చేస్తున్నారు...అలాంటి వారికి నేను సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు. సంఘవిద్రోహ శక్తులు, రౌడీలు లేకుండా చేశాను. రాజకీయ ముసుగులో నేరస్తులు ఉండకూడదు. నేరాలు చేసినా తప్పించుకోలేరు." అని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# మెగా వర్సెస్ అల్లు..

## చెదిరిన బావ బావమరిది బంధం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 13:

చాలా రోజులుగా మెగా ఫ్యామిలీలో చిచ్చు నడుస్తోంది పవన్ కళ్యాణ్ రాజకీయ పరిస్థితుల కారణంగా అల్లు ఫ్యామిలీ దూరమైపోతున్న పరిస్థితులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి.నిజానికి ఇది కొణిదల ఫ్యామిలీ వర్సెస్ అల్లు ఫామిలీ అనడానికి లేదు. ఇది పూర్తిగా పవన్ కళ్యాణ్ వర్సెస్ అల్లు అర్జున్ అని చెప్పుకోవచ్చు. తన మామ ఆయన పవన్ కళ్యాణ్ పోటీ చేస్తుంటే వైసీపీలో ఉన్న తన వ్యక్తిగత స్నేహితుడి కోసం వెళ్లి ప్రచారం చేశాడు. అల్లు అర్జున్ అక్కడే మొదలైంది అసలు చిచ్చు.

అటు అల్లు అర్జున్ ఫ్యాన్స్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ సోషల్ మీడియా సాక్షిగా యుద్ధం చేసుకున్నారు. ఏది ఏమైనా మెగా ఫ్యామిలీ అంతా ఒకటే అనే భ్రమలు అందరు ఉంటారు. కానీ ఇప్పుడు ఆ భ్రమను తొలగుతున్నట్టుగా కనిపిస్తున్నాయి.

తాజాగా నిన్న జరిగిన ప్రమాణ స్వీకారానికి అల్లు అర్జున్ తరఫున ఎవరు హాజరు కాకపోవడంతో ఈ అనుమానాలకు బలం చేకూరుతుంది. చాలా ఏళ్లుగా అల్లు అరవింద్ తో పవన్ కళ్యాణ్ కి మంచి టర్మ్స్ లేవు కారణాలు ఏంటో తెలియదు కానీ అల్లు అరవింద్ అంటే చాలు పవన్ కళ్యాణ్ విరుచుకు పడిపోతాడు.ఇప్పుడు అదే తత్వం అల్లు అర్జున్ కి కూడా వచ్చింది గతంలో అల్లు అర్జున్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ తో పెట్టుకున్నాడు. మళ్లి కాస్త వెనక్కి తగ్గాడు. ఇక ఇప్పుడు రాజకీయాలు మారుతున్నాయి లెక్కలు వాటి సమీకరణాల రూపు రేఖలు కూడా మారుతున్నాయి. కాబట్టి చిరంజీవి తన తమ్ముడి





విజయాన్ని చాలా ఎంజాయ్ చేస్తున్న సందర్భంలో తన పక్కన ఎప్పుడూ ఉండే అల్లు అరవింద్ లేకపోవడంతో నిజంగానే అల్లు ఫ్యామిలీకి కొణిదల ఫ్యామిలీకి మధ్య గ్యాప్ వచ్చింది అని అందరూ అనుకుంటున్నారు. పైగా మోది పవన్ కళ్యాణ్ మరియు చిరంజీవిలతో కొత్త రాజకీయం చేయబోతున్నాడు. ఇలాంటి సందర్భంలో అల్లు అరవింద్, అల్లు అర్జున్ వీరికి వ్యతిరేకంగా ఉండడానికి కారణాలు ఏంటో మరికొన్ని రోజులు ఆగితే బయటకు వస్తాయి.ఇక పవన్ కళ్యాణ్ కి సపోర్ట్ చేయడం కోసం అల్లు అర్జున్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి నాగబాబు సైతం అగ్నికి ఆజ్యం పోశారు. తమ్ముడు గెలుపు నీ ఎంజాయ్ చేయడం వరకు ఓకే కానీ ఫ్యాన్స్ ని గెలకడమే కాస్త ఇబ్బంది. ఏది జరుగుతున్నా చిరంజీవి ఎప్పటి లాగానే గుమ్మనంగా తన పని తాను చేసుకుంటూ పోతున్నాడు. తాజాగా సాయి ధరంతేజ్ సైతం అల్లు అర్జున్ ని అలాగే అతని భార్య స్నేహారెడ్డిని సోషల్ మీడియాలో అన్ ఫాలో అయ్యాడు. దీంతో కొణిదెల ఫ్యామిలీ ఒక గ్రూప్ అయిపోతే అల్లు ఫ్యామిలీ మరో గ్రూప్ అయిపోయిందని అభిప్రాయానికి వస్తున్నారు అందరూ.

# తిరుమల శ్రీవారి సేవలో సీఎం చంద్రబాబు కుటుంబం.

ఆంధ్ర ప్రగతి తిరుమల జూన్ 13:



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆయనకు తితిదే జేఈవో గౌతమి, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు. అఖిలాండం వద్ద చంద్రబాబు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తిరుమల పెద్ద జీయర్ మఠానికి వెళ్లి ఆశీర్వచనం తీసుకున్నారు. చంద్రబాబు వెంట ఆయన సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాంశ్ ఉన్నారు. సీఎంను చూసేందుకు వైకుంఠం క్యూకాంప్లెక్స్ వద్దకు తెదేపా కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చారు.

# బావ కళ్ళల్లో ఆనందం కోసం.. బాలయ్య త్యాగం..!

*(మొదటి పేజీ తరువాయి)*

మరోవైపు చిన బావ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి. మరో బావ వేంకటేశ్వరరావు మంత్రి గా పనిచేసారు. పెద్ద అల్లుడు రాష్ట్ర మంత్రి గా ఉన్నా... అధికారం ఇంట్లో ఉందనే పొగరు, అహంకారం చూపించే వ్యక్తి మా బాలయ్య కానే కాదంటున్నారు. మంత్రి పదవి రాలేదని బాలయ్యకు బాధ ఉండకపోవచ్చు అభిమానులు మాత్రం తమ అభిమాన హీరోకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదనే బాధలో ఉన్నారు. ఆయన్ని మంత్రిగా చూడాలనుకున్నారు. కానీ అది ఈ సారి సాధ్యం కాలేదు.అంతేకాదు తన తండ్రి ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ లో తనయుడిగా బాలయ్యకు గౌరవం ఇవ్వడం లేదనే బాధ కూడా ఆయన అభిమానుల్లో కనిపిస్తోంది. పార్టీ బ్యానర్ లో బాలయ్య బాబు ఫోటో లేకుండా చేసారనే బాధ వాళ్లను వెంటాడుతోంది. బాలయ్య బాబు అసలు సిసలు భోళా మనిషి అని చెప్పుకుంటున్నారు. తనకు ఇది కావాలని అడిగే మనస్తత్వం బాలయ్యది కాదు. అది ఆయన బలం, బలహీనత అంటూ తమ బాధను సోషల్ మీడియా వేదికగా వెల్లగక్కుతున్నారు.

# మనల్ని ఎవరూ ఏమీ చేయలేరు.!

*(మొదటి పేజీ తరువాయి)*

రూ.2.7 లక్షల కోట్లు ఎలాంటి లంచాలు, వివక్షా లేకుండా అందించాం అని గుర్తుచేశారు వైఎస్ జగన్.. ఏ నెలలో ఏమిస్తామో.. ప్రతి సంవత్సరం కాలెండర్ విడుదలచేసి, ఆమేరకు మాట తప్పకుండా పథకాలు అమలు చేశాం. ఇవన్నీ కూడా ఎప్పుడూ కూడా చూడని మార్పులు. గతంలో ఎప్పుడూ చూడని సంస్కరణలు అమలు చేశాం. విద్య, వైద్యం, వ్యవసాయం, సామాజిక న్యాయం, మహిళాసాధికారిత, సుపరిపాలన విషయంలో ఎప్పుడూ జరగని, చూడని సంస్కరణలు తీసుకు వచ్చాం. ఇవన్నీ మనం చేసి, చూపించి.. ప్రజల మన్ననలను పొందిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాం. కానీ, ఎన్నికల్లో ఏమైందో తెలియదు అన్నారు. 2019 నుంచి 2024 వరకు ఐదేళ్లు ఇట్టే గడిచిపోయాయి. అదే మాదిరిగా మళ్లీ 2024 నుంచి 2029 వరకు కూడా ఐదేళ్లు ఇట్టే గడుస్తాయి. మనం గుర్తుపెట్టుకోవాల్సిన అంశం ఏమిటంటే.. సినిమాలో ప్రస్తుతం ఫస్టాఫ్ మాత్రమే అయ్యింది. గతంలో ఇదే మాదిరిగా పరిస్థితులు ఉన్నప్పుడు కూడా మనం ఏమాదిరిగా పైకి లేచామో అన్నది మీ అందరికీ తెలిసిందే అన్నారు.

ప్రజల్లో మనం చేసిన మంచి ఇవాళ ఉంది. ఇంటింటికీ మనంచేసిన మంచి బ్రతికే ఉంది. మనంచేసిన పాలనమీద విశ్వసనీయత ప్రజల్లో ఇప్పటికీ ఉంది అన్నారు జగన్%%% మనపట్ల విశ్వసనీయత ఇంకా బతికే ఉంది. గడపగడపకూ మనంచేసిన మంచి ఇంకా బతికే ఉంది. ఇవన్నీ ఉన్నప్పుడు మళ్లీ మనం పైకి లేవడం అన్నది కూడా తథ్యం. కాకపోతే కొంత సమయం పడుతుంది. ఆ సమయం మనం ఇవ్వాలి. ఆ టైం ఇచ్చినప్పుడు, వాళ్ల పాపాలు పండినప్పుడు కచ్చితంగా మనం పైకి లేస్తాం. ఈ విషయం ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఇక, రాజకీయాల్లో అన్నికంటే ముఖ్యమైన అంశం క్యారెక్టర్. విలువలు, విశ్వసనీయత. ఈ పదాలకు అర్థం తెలుసుకోవడం చాలా అవసరం. రాజకీయాలంటే అధికారం మాత్రమే కాదు. అధికారంలో లేనప్పుడు కూడా ఒక మనిషి ఎలా ప్రవర్తిస్తాడు, ఎలా ఉంటాడు అన్నదికూడా రాజకీయమే. అధికారంలో లేనప్పుడు కచ్చితంగా కష్టాలు వస్తాయి. కానీ, ఆ కష్టాలు వచ్చినప్పుడు ఎలా స్పందిస్తామన్నది మన చేతుల్లో ఉంది. కష్టాలు వచ్చినప్పుడు విలువలు, విశ్వసనీయతలేని మనిషిగా రాజకీయాలు చేద్దామా? లేక ఆ కష్టాలను ఎదుర్కొంటూ, హుందాగా నిలబడుతూ.. ముందడుగులు వేసి కష్టపడితే.. మళ్లీ అధికారంలోకి వస్తామా? అన్నది ఆలోచన చేయాలని సూచించారు.

మన కళ్లముందే చంద్రబాబుగారి పాపాలు ఎలా పండుతాయో గతంలో మనం అంతా చూశాం. మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడలేదు. చివరికి ఏ పార్టీకి ఎవరు ఓటు వేశారు అన్నది చూడకుండా.. ప్రతి పథకాన్ని డోర్ డెలివరీ చేశాం. అర్హత మాత్రమే ప్రమాణికంగా తీసుకుని.. ప్రతి పథకం ప్రతి ఇంటికే అందించాం. అలాంటి పాలన మనదైతే.. ఈ రోజు కేవలం వాళ్ల పార్టీకి ఓటువేయకపోవడమే పాపం అన్నట్టుగా.. రావణకాష్టం సృష్టిస్తున్నారు. విధ్వంసం చేస్తున్నారు. ఆస్తులకు నష్టంచేస్తున్నారు. దాడులు చేస్తున్నారు. అవమానిస్తున్నారు. అమానుషంగా దాడులకు పాల్పడుతున్నారు. ఇవన్నీకూడా శిశుపాలుడి పాపాల మాదిరిగా మొదలయ్యాయన్నారు.ఇంకోవైపు మనం మనకు ఓటు వేయకపోయినా వివక్ష చూపకుండా పథకాలకు ప్రతి ఇంటికీ డోలివరీ చేశాం. ఇప్పుడు వారు చేసిన పాపాలు ఊరికే పోవు అన్నారు జగన్.. చంద్రబాబు రెండో పాపంకూడా అప్పుడే పండింది.

కేంద్రంలో ఇప్పుడు నెలకొన్న రాజకీయ పరిస్థితులు ఈ మధ్యకాలంలో ఎప్పుడూ లేవు. కేంద్రంలో 240 సీట్లకు అధికారపార్టీ పరిమితం కావడం, మరోవైపు రాష్ట్రంలో టీడీపీకి మంచి సంఖ్యరావడం, ఎన్డీయేలో కీలకంగా ఉన్న పరిస్థితులు ఉన్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో కూడా ప్రత్యేకహోదాను అడగకపోవడం చంద్రబాబు చేసిన మరో పాపం. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ప్రత్యేక హోదాను అడక్కపోతే.. రాష్ట్రంలో ఏ ఒక్క యువకుడు కూడా క్షమించడు అని హెచ్చరించారు. మనం అధికారంలో ఉండి ఉంటే క్యాలెండర్ ప్రకారం అమ్మఒడి, రైతుభరోసా, విద్యాదీవెన, వసతిదీవెన, మత్స్యకారభరోసా వంటి పథకాలు ఇప్పటికే అమల్లో ఉండేవి. ఇవి ఇప్పుడు వస్తాయో, రావో తెలియని పరిస్థితి ఉంది. రాబోయే రోజుల్లో ఈ పాపాలు పండుతాయి. ఈ పాపాలన్నీ పండేదాకా.. మన ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదు. మనం గట్టిగా నిలబడి, ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లగలిగేలా ప్రజల్లో నిరంతరం ఉండాలి. ఇవన్నీ మీకు తెలిసిన విషయాలే. కేవలం గుర్తు మాత్రమే చేస్తున్నాను. కష్టాలు

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం14 జూన్ 2024

# హోల్ సేల్ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూన్ 13:** నంద్యాల మండలంలోని హోల్సేల్ ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారి వై. వి.మురళీ కృష్ణ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా నంద్యాల పట్టణం యండాలి శ్రీ వెంకట శివ సాయి ఫర్టిలైసర్స్ యందు ఎరువుల నిలువలు,స్టాక్ బుక్ రిజిస్టర్స్ ,బిల్ బుక్స్,మరియు ఇతర ధ్రువపత్రాలు తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రిజిస్టర్ నిర్వహణలో పలు సూచనలు చేయడం జరిగింది.అదేవిధంగా జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారు మాట్లాడుతూ హోల్ సేల్ ఎరువు దుకాణం యజమానులు రిటైల్ డీలర్లకు మరియు రైతులకు ఎరువుల కొరత రాకుండా సక్రమంగా సరఫరా చెయ్యాలని, రిజిస్టర్ మరియు గ్రౌండ్ బ్యాలెన్స్ సమానంగా ఉండేట్లు చూసుకోవాలని, స్టాక్ రిజిస్టర్ లు గోడౌన్ ప్రకారం మరియు గ్రేడ్ ప్రకారం నిర్వహించాలని,అదేవిధంగా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించరాదనీ ,రైతులకు కావల్సిన ఎరువులు మాత్రమే విక్రయించాలని తెలియచేసారు డీలర్లు అందరూ ఎఫ్ సి ఓ 1985 కి అనుగుణంగా ఎరువుల వ్యాపారం చేసుకోవాలని, ఎఫ్ సి ఓ 1985 కి అనుగుణంగా చెయ్యని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.ఈ తనిఖీలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్ మరియు మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు పాల్గొన్నారు.

# మృతి చెందిన ఆశ కార్యకర్త లత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సిఐటియు డిమాండ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 13: నంద్యాల పట్టణంలో 22వ వార్డుకు చెందిన ఆశా కార్యకర్త లత స్వగ్రామమైన చిత్తరేని పల్లె కి వెళ్లి లత మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమణకుమారి, నంద్యాల అర్బన్ అధ్యక్ష కార్యదర్శులు శివమ్మ షమీమ్ , లతోపాటు లలితమ్మ, సుభద్రమ్మ, దేవికుమారి, ప్రశాంతి, మద్దమ్మ, శిరోమణి, నాగమణి లు పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమణకుమారి లు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నంద్యాల పట్టణంలోని 22వ వార్డులో ఆశా కార్యకర్తగా పనిచేస్తూ ప్రజలకు నిరంతరం సేవలు చేస్తూ ఉన్న ఆశ కార్యకర్త లత మృతి చెందడం చాలా బాధాకరమని, ఆమె కుటుంబాన్ని టిడిపి ప్రభుత్వం ఆదుకోవాలని,ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, ఆ పిల్లలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఆలోచించాలని, అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, మట్టి ఖర్చులకోసం 20,000 రూపాయలు ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం, సీఎం సహాయ నిధుల కింద మన కుటుంబాన్ని ఆదుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# బీసీ కుటుంబం బీసీలకు సేవ చేసే కుటుంబం

## -బీసీ రాజారెడ్డి ని కలిసిన బీసీ సంఘం జిల్లా నాయకులు సురేష్ కుమార్ యాదవ్ .




**ఆంధ్ర ప్రగతిబనగానపల్లె జూన్ 13:** రాష్ట్ర మంత్రి తెలుగుదేశం పార్టీ బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి వారి సోదరులు పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి లు బీసీలకు సేవ చేసే కుటుంబమని, అందరికీ అందుబాటులో ఉండి బడుగు బలహీన వర్గాల వారికి భరోసా కల్పించే కుటుంబం బీసీ కుటుంబమైనని బీసీ సంఘం జిల్లా నాయకులు దామెర్ల సురేష్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం నాడు రాష్ట్రంలోని మంత్రివర్గంలో ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డికి చోటు దాకడంతో ఆయన సోదరుడు పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సురేష్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తమ కుటుంబానికి ఎంతో అత్యంత ఆప్తులు బీసీ రాజారెడ్డి అని తాను ప్రవేట్ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసిన సమయంలో తనకు ఎంతగానో ప్రోత్సహించి మా అభివృద్ధికి బీసీ కుటుంబం భాగస్వాములు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ అందర్నీ కలుపుకొని తమ కుటుంబాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని సురేష్ తో చెప్పారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రవేట్ కళాశాలలపై యాజమాన్యాలపై కాలేజీలను మూసి వేసుకునేలా నియంతగా వ్యవహరించి ఎంతోమంది కుటుంబాలు రోడ్డున పడ్డాయని సురేష్ కుమార్ యాదవ్ గుర్తు చేశారు. తనకు నచ్చిన నాయకుడు మెచ్చిన నాయకుడు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అని ఆనాడు 2014లోనే చెప్పడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు బీసీ కుటుంబం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు 4.0 సుపరిపాలన ప్రారంభం

## ఐదేళ్ల సైకో పాలనకు చరమగీతం

## ప్రజా సంక్షేమమే టిడిపి ధ్యేయం.

## -టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏ వి ఆర్ ప్రసాద్.



**ఆంధ్ర ప్రగతినంద్యాల జూన్ 13:** రాష్ట్రంలో ఐదేళ్ల సైకో పాలనకు ప్రజలు ఓటుతో చరమగీతం పాడారని, చంద్రబాబు 4.0 ప్రభుత్వ నాయకత్వంలో సుపరిపాలన ప్రారంభమైందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏ వి ఆర్ ప్రసాద్ అన్నారు. విజయవాడలో ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ నజీర్ అధ్యక్షతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఏవిఆర్ ప్రసాద్ టిడిపి యువ నాయకుడు, ప్రజా గళం రూపకర్త నారా లోకేష్, రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన నంద్యాలకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు ఎన్ఎండి ఫరూక్, నిడదవోలు నుంచి జనసేన ఎమ్మెల్యేగా గెలిచిన కందుల దుర్గేష్,ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే ఎన్ వరదరాజుల రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎన్ కొండారెడ్డి తదితర ముఖ్య నాయకులను కలిసి వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది. జగన్ నేతృత్వంలో జరిగిన అరాచక దౌర్జన్యకర పాలనను చూసిన ప్రజలు భవిష్యత్తు కోసం కూటమిని భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా గురువారం సచివాలయంలో ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తొలి సంతకం మెగా డీఎస్సీ, రెండవ సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట రద్దు పై చేయడం తదితర 5 ఫైళ్లపై సంతకం చేశారని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. అవినీతి రహిత పాలన అందించడమే ధ్యేయంగా, ప్రజా సంక్షేమ పాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఏవిఆర్ ప్రసాద్ పేర్కొన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ సంతకం చేసిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

## - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు, ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు జూన్ 13:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా, రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి నల్ల చట్టాన్ని రద్దు చేస్తూ రెండవ సంతకం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రముఖ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా ప్రమాద కరంగా పరిణమించిన , రాజ్యాంగ మౌలిక సూత్రాలకి విరుద్ధంగా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను (ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ) రద్దు చేస్తామని ఎన్నికల ప్రచారం మరియు మానిఫెస్టోలోనూ ప్రకటించిన చంద్రబాబు...ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో సైతం ప్రజలు తమ ఆస్తులను కాపాడుకోవాలని, ల్యాండ్ టైటిల్ యాక్ట్ లాంటి నల్ల చట్టాలను రద్దు చేయాలని, ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని ప్రజల్లో ఏర్పడిన భయం జగన్మోహన్ రెడ్డిని అతి ఘోరంగా ఓడించడానికి ఒక ఆయుధంగా సహకరించింది.జగన్ సర్కార్ అరాచక పాలనకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక నిదర్శనం అని ముప్పాళ్ళ ఉద్ఘాటించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి నల్ల చట్టానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన న్యాయవాదులు, రైతు సంఘాలు, ప్రజా సంఘాల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందడుగు వేయడం అభినందనీయమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే లాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తానని ఎన్నికల ప్రచారం సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చి.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే తొలి సంతకం డీఎస్సీ పైన.. రెండవ సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ పెట్టడం పట్ల రైతు సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రజలు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి బాటలో నడిపించేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు ముప్పాళ్ళ సుబ్బారావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా... ప్రజా రంజక పరిపాలన సాగించాలని.. అన్ని రకాలుగా ధ్వంసమైన వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టాలని .. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ముప్పాళ్ళ ఆకాంక్షించారు.

# మంత్రి ఎన్ఎండి ఫారుక్ కు.. అగోరా చెప్పిందే జరిగిందా.?





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 13:**

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు వినూత్నంగా తీర్పునిచ్చారు. ఎన్నికలలో బీజేపీ, టీడీపీ, జనసేనను అఖండ మెజార్టీనిచ్చి దీవించారు.చంద్రబాబు తమ రాష్ట్రాన్ని తిరిగి డెవలప్ మెంట్ పథంలో తీసుకెళ్తారని భావించి, కూటమికి మంచి మెజార్టీతో విజయం అందించారు. అదేవిధంగా కూటమి నేతలు కూడా చక్కగా సమన్వయం చేసుకుని, ఎక్కడ కూడా ఓట్లు చీలకుండా, భేషజాలకు పోకుండా కూటమి సమిష్టి గెలుపు టార్గెట్ గా వైసీపీకి వ్యతిరేకంగా పోరాడారు. ప్రజలు కూడా అదే విధంగా కూటమిని ఆదరించారు. ఇదిలా ఉండగా.. ఏపీ రాజకీయాల్లో జరిగిన ఒక సంఘటన సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారింది.సాధారణంగా ఎన్నికల జరుగుతుదనగానే రాజకీయ నేతలు ఎన్నికల ప్రచారాలలో బీజీగా ఉంటారు. అలాంటి సమయంలో కొందరు బాబాలు, అఘోరీలు, చిలుక జోస్యం చెప్పేవారు, సోది చెప్తామంటూ కొందరు రాజకీయ నాయకుల చుట్టుచేరుతుంటారు. మీ జాతకం మంచిగుందని, మిమ్మల్ని కొట్టేవాడు లేడంటూ వారి ఫ్యూచర్ చెప్తారు. ఇలాంటి ఘటనలను అందరు విశ్వసించకపోయిన, కొందరు మాత్రం చెప్పినవి, చెప్పినట్లుగా జరిగిందని నమ్ముతుంటారు. అచ్చం ఇలాంటి ఒక అఘోరీ బాబా చెప్పింది, చెప్పినట్లు ఏపీ ఎమ్మెల్యే విషయంలో జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ లోని..ఉమ్మడి కర్నూలు జిల్లా నంద్యాల నుంచి ఎన్ఎండీ ఫరూక్ చంద్రబాబు కేబినెట్‌లో చోటు సంపాదించారు. ఆయనకు గతంలో కూడా మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. నంద్యాలకు చెందిన సీనియర్ నేత ఫరూక్ ను తొలినుంచి చంద్రబాబు ప్రయారిటీ ఇస్తు వస్తున్నారు. 2014 ఎన్నికల్లో అనూహ్యంగా.. ఆయనకు టీడీపీ టికెట్ ఇవ్వలేదు కానీ.. ఎమ్మెల్సీ ఇచ్చి, మంత్రిగా కూడా అవకాశం ఇచ్చారు. ఈ నేపథ్యంలో.. 2024 ఎన్నికల్లో ఫరూక్‌కు నంద్యాల నుంచి టీడీపీ టికెట్ కేటాయించింది. అయితే ఎన్నికల సమయంలో ఏప్రిల్ నెలలో ఆయన పార్టీ కార్యాలయంలో ఉండగా.. ఒక ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఫరూక్ నంద్యాల టీడీపీ కార్యాలయంలో ఉన్నప్పుడు ఓ అఘోరా అక్కడికి వచ్చారు. అక్కడికి అఘోరా రావడంతో అందరూ షాకింగ్ కు గురయ్యారు.





ఫరూక్ ఆ సమయంలో.. కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్నారు... ఫరూక్ ముందు కూర్చుని నిన్ను ఓడించే వాడు ఎవరు లేరని అఘోరీ అన్నాడు. అన్ని అడ్డంకులు ఎదురొడ్డి మంత్రి పదవిని గెలుచుకొవడం ఖాయమని జోస్యంచెప్పాడు. హిందూ, ముస్లింలు సోదరభావంతో కలిసి ఉంటారని అఘోరా అన్నాడు. ఆ సమయంలో అఘోరీ బాబా అన్న మాటలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ గా మారింది. ఇప్పుడు అఘోర చెప్పిన జోస్యం నిజమైంది. అంతేకాదు అఘోరా చెప్పినట్లుగా ఫరూక్ ఓ కష్టాన్ని కూడా దాటారు.. ఆయన ఎన్నికల ప్రచార సమయంలో రోడ్డు ప్రమాదం నుంచి గాయలతో, బైటపడ్డారు. అఘోరా చెప్పినట్లుగానే.. చంద్రబాబు తన కేబినెట్ లో.. ఫరూక్ కు మంత్రి అవకాశం ఇచ్చారు. ఈ నేపథ్యంలో మరోమారు అఘోరీ బాబా చెప్పింది నిజమైందంటూ ఆయన ఫ్యాన్స్ ఈ వీడియోను షేర్ చేసి గుర్తు చేస్తున్నారు.





## ప్రైవేట్ పాఠశాల బస్సులు

-పరిమితికి మించి బస్సుల్లో విద్యార్థులు.
-బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్స్ వున్నాయో లేవో.
-కొన్ని బస్సులకు వాసన వెదజల్లుతున్న పొగలు.
-ప్రమాదాలు జరగక ముందే అధికారులు దృష్టి పెట్టండి.

# ఫిట్నెస్ ఓకేనా..?

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 13:

విద్యా సంవవత్సరం ప్రారంభం అయ్యింది.విద్యార్థులు ప్రవేట్ పాఠశాలల్లో భారీగా చేరిపోయారు.ప్రభుత్వ నిభందనలు తుంగలో తొక్కి కొన్ని పాఠశాలలు భారీగా ఫీజులు దండు కున్నారు.పుస్తకాలు ,మెటీరియల్స్ పేరుతో 12 వేలు నుంచి 13 వేల వరకు తీసుకున్నారు.ప్రవేటు పాఠశాలల్లో పుస్తకాలు,మెటీరియల్స్ విక్రైంచకూడదనే నిభందనలు గాలికి వదిలివేశారు.విద్యార్థి సంఘాలు,మీడియా విద్యా శాఖ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.అధికారులు మాత్రం కన్నెత్తి చుసింటే ఒట్టు.విద్యార్థుల తల్లిదండ్రులు సైతం విద్యా శాఖ అధికారులకు పిర్యాదులు చేసిన పలితం లేకపోవడంతో చేసేది లేక ప్రవేటు పాఠశాలలు,కళాశాలలు చెప్పినంత ఇచ్చుకున్నారు.కొన్ని పాఠశాలలు,కళాశాలలకు పార్కింగ్ వసతులు లేవు కానీ అనుమతులు మాత్రం ఇస్తున్నారు.పట్టణంలో ఎన్నో పాఠశాలలు రేకుల షెడ్డు లలో పాఠశాలలు నడుపుతున్న చర్యలు శూన్యం.నంద్యాలలో జిల్లా అయిన తర్వాత జిల్లా స్థాయి అధికారులు ఉన్నా లేరనే సమాధానం అన్ని వర్గాల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి.భారీ చీకటి ఒప్పందాలు కుదుర్చుకోవడమే అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.మరో వైపు ప్రవేటు పాఠశాలలు,కళాశాలలకు చెందిన బస్సుల్లో ప్రభుత్వ నిభందనల మేరకు బస్సుల్లో విద్యార్థులు వుండాలి.పెద్దల కాలంలో చెప్పుకునే వారు,దేవతలకు వాహనాలు వుండవు వారు పుష్పక విమానంలో తిరిగేవారనీ ఎంతమంది కూర్చున్నా ఒకరికి స్థలం వుండేదని చెప్పేవారు.పుష్పక విమానం చూసే అదృష్టం మనకు లేకపోయినా కలియుగంలో కొన్ని ప్రవేటు పాఠశాలలు,కళాశాలల యాజమాన్యాలు వారికి చెందిన బస్సుల్లో కెపాసిటీ మించి విద్యార్థులను ఎక్కించి పుష్పక విమానం లా ఎంతమంది విద్యార్థులు ఎక్కినా మరొకరికి అవకాశం వుంటుంది అన్నట్లు గా వుంటున్నాయి.ప్రభుత్వం మాత్రం ఒక వైపు పరిమితికి మించి విద్యార్థులు వుంటే కటిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నా పాటిస్తే ఒట్టు.మరో వైపు బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్స్ వున్నాయో లేవో తెలియదు కానీ కొన్ని బస్సుల నుంచి వాసనతో కూడిన పొగలు వెదజల్లుతూ వుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నాయి.ఇలాంటి వి చూడాలంటే సాయంత్రం లలితా నగర్,ఎన్జీఓ కాలనీ,శ్రీనివాసన్,సన్నివనగర్ గేట్,బొమ్మలసత్రం ప్రాంతంలో నిలబడితే కనిపిస్తాయి.బస్సుల్లో ఊపిరి ఆడకుండా విద్యార్థులను ఎక్కించుకుని వెళుతున్నా అధికారులకు ఓవర్ లోడ్ కనిపించకపోవడం విశేషం.విద్యార్థులకు ప్రమాదాలు జరగక ముందే అధికారులు కట్టడి చేయాలని కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.అన్ని ప్రాంతాల్లో సంభందిత అధికారులు ప్రవేట్ బస్సులను తనిఖీ చేసి చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.ప్రవేటు పాఠశాలలు,కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని బస్సుల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు లేకుండా చూస్తారని ఆశిద్దాం.

# హామీల పై తొలి సంతకం చేసిన సీఎం చంద్రబాబు..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 13:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు కొద్దిసేపటి క్రితమే బాధ్యతలు స్వీకరించారు. భారీ కాన్వాయ్ తో వెలగపూడిలోని సచివాలయానికి సతీమణితో వచ్చిన చంద్రబాబు సరిగ్గా సాయంత్రం 4.41నిమిషాలకు సీఎం కుర్చీలో కూర్చొని బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు చేపట్టిందే తడవుగా మొదటిగా మెగా డీఎస్సీ ఫైలుపై సంతకం చేశారు చంద్రబాబు.సీఎంగా బాధ్యతలు స్వీకరించేందుకు వస్తున్న చంద్రబాబుకు రాజధాని ప్రాంత ప్రజలు, రైతులు ఘనస్వాగతం పలికారు. దారి పొడవున పూలుజల్లి సీఎంపై తమ ఆదరాభిమానాలు చూపించారు.ప్రజలు అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలనే కృతనిశ్చయంతో ఏపీ ప్రభుత్వం ఉంది. కొత్తగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సీఎం నారాచంద్రబాబునాయుడు ముందుగా పెట్టుకున్న ముహుర్తం ప్రకారం ఈరోజు సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఐదు ఫైళ్లపై సంతకం చేశారు.ఇందులో ప్రధానమైనది మెగా డిఎస్సీ ఫైలుపై సంతకం చేస్తారు. అలాగే వైసీపీ సర్కారు తెచ్చిన ల్యాండ్ యాక్ట్ ను రద్దు చేస్తూ రెండో ఫైలుపై సంతకం చేస్తారు. వీటితో పాటు 4వేల రూపాయలకు పింఛన్ పెంపు,అన్న క్యాంటిన్ పునరుద్దీరణ, స్కిల్ సెన్సెక్స్ పై సంతకాలు చేసి పరిపాలన ముద్ర వేయనున్నారు.

### చంద్రబాబు సంతకం చేసిన 5ఫైల్స్ ఇవే..

1.తొలి సంతకం – మెగా డీఎస్సీ ..!
2.రెండో సంతకం – ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు.
3.మూడో సంతకం – 4వేల రూపాయలకు పింఛన్ పెంపు.
4.నాల్గవ సంతకం – అన్న క్యాంటిన్ పునరుద్దీరణ.
5.ఐదవ సంతకం – స్కిల్ సెన్సెక్స్.

ప్రజలకు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకూడదని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే తమ ప్రభుత్వం పరిపాలన భాధ్యతలు స్వీకరించగానే ప్రజలకు అవసరమైన, ఆమోదయోగ్యమైన పనులకు శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు. అందుకే గతంలో టీడీపీ పాలనలో చేపట్టిన అన్న క్యాంటిన్ల ప్రారంభంతో పాటు పెంచిన ఫించన్ ను అందజేసేందుకు సముఖంగా ఉన్నట్లుగా తెలుస్తోంది.అయితే ఎన్నికల హామీల్లో భాగంగా మెగా డిఎస్సీ, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు హామీలు ఎక్కువ ప్రభావం చూపాయని చెప్పొచ్చు. సూపర్ సిక్స్ పథకాలపై త్వరలోనే చర్చించి అమలుకు చర్యలు తీసుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

### ఐదేళ్ల తరువాత మళ్లీ ఆకుర్చీలో

చంద్రబాబుఐదేళ్ల తరువాత ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఏపి సచివాలయంలో అడుగు పెట్టారు. సచివాలయం మొదటి బ్లాక్‌లోని ముఖ్యమంత్రి చాంబర్‌లో ఐదు ఫైల్స్‌పై సంతకాలు చేశారు. మొదటి సంతకాన్ని మెగా డిఎస్సీపై చేయడం విశేషం. రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుపై చేశారు. మూడో సంతకం పింఛన్‌ల పెంపుపై చేశారు. నాలుగో సంతకం అన్నక్యాంటిన్ల పునరుద్దరణ, ఐదో సంతకం నైపుణ్య గణనపై చేశారు.త్వరలో సవరణలతో డిఎస్సీ నోటిఫికేషన్ఇచ్చిన మాట ప్రకారం మెగా డిఎస్సీపై మొదటి సంతకం చేయడంతో నిరుద్యోగుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి డిఎస్సీపై సంతకం చేశారు. ఈ డిఎస్సీలో కేటగిరీల వారీగా పోస్టులు ఇలా ఉన్నాయి. ఎస్జీటీ పోస్టులు 6,371, పీఈటీ పోస్టులు 132, స్కూల్ అసిస్టెంట్స్ పోస్టులు 7725, టీజీటీ పోస్టులు 1781, పీజీటీ పోస్టులు 286, ప్రిన్సిపల్ పోస్టులు 52 ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుల్యాండ్ టైటిలింగ్ చట్టం కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. నీతి ఆయోగ్ సూచనల మేరకు తయారు చేశారు. ఈ చట్టం కింద భూమి యజమానులకు సంబంధించిన వివరాలు, రికార్డులు డిజిటలైజ్ చేస్తారు. గ్రామ స్థాయిలో భూముల యజమానుల సమక్షంలో భూమి కొలతలు వేసి ఖచ్చితమైన హద్దులు నిర్ధారిస్తారు. ఇవన్నీ చూడటం కోసం రెవెన్యూలో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తారు. రాష్ట్ర స్థాయిలో ఇందుకు సంబంధించిన విభాగం ఏర్పాటైంది. జిల్లా స్థాయిలోనూ అధికారులను నియమించారు. డివిజన్, మండల స్థాయిలో అధికారుల నియామకాలు జరగాల్సి ఉంది. భూమి వివాదాలు వస్తే ఈ చట్టం వల్ల కింది కోర్టులకు వెళ్లే అవకాశం ఉండదని, నేరుగా హైకోర్టు, సుప్రీ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉంటుందని చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. ఎన్నికల్లో భూమి యాజమాన్య హక్కు చట్టం తీవ్రస్థాయిలో ప్రభావం చూపింది.ఏప్రిల్ నుంచి పింఛన్‌ల పెంపు అమలురాష్ట్ర వ్యాప్తంగా సామాజిక పింఛన్‌ల పెంపు అమలు చేసేందుకు రెండో సంతకం పెట్టారు. ప్రస్తుతం ఇస్తున్న రూ. 3వేల పింఛన్‌ను ఇక నుంచి రూ. 4వేలు ఇస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక పింఛన్‌లు తీసుకునే వారు 65.69 లక్షల మంది ఉన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి పింఛన్‌లు ఇస్తారు.అన్న క్యాంటిన్‌ల పునరుద్ధరణరాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్న క్యాంటిన్‌లను ఏర్పాటు చేసింది. పేదలకు రూ. 5లకే భోజనం అందించే కార్యక్రమాన్ని చేపట్టింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని రద్దు చేసింది. తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టగానే పునరుద్ధరిస్తూ చంద్రబాబు నాలుగో సంతకం చేశారు.నైపుణ్య గణనరాష్ట్రంలో



నిరుద్యోగులుగా ఉన్న వారు వివిధ నైపుణ్యాలకు సంబంధించి ఎంత మంది ఉన్నారనే వివరాలు సేకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జనాభా గణన జరగనందున నిరుద్యోగుల్లో నైపుణ్యాల గురించి తెలుసుకునేందుకు నైపుణ్య గణన చేపట్టేందుకు ఐదో ఫైల్‌పై చంద్రబాబు సంతకం చేశారు.సూపర్ సిక్స్ గురించి పట్టించుకోని చంద్రబాబుబాబు ష్యూరిటీ–భవిష్యత్ గ్యారెంటీ పేరుతో ఎన్‌డీఏ కూటమి ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాల గురించి హామీలు ఇచ్చింది. ఇందులో యువతకు రూ. 20 లక్షల ఉపాధి అవకాశాలు, లేదా నెలకు రూ. 3000లు నిరుద్యోగ భృతి, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15వేలు, ప్రతి రైతుకు ఏటా రూ. 20వేలు ఆర్థిక సాయం, ప్రతి ఇంటికీ ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్‌లు, ప్రతి మహిళకు నెలకు రూ. 1500లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సూపర్ సిక్స్ పథకాల గురించిన ఊసే లేకుండా ఈ ఐదు ఫైల్స్‌పై సంతకాలు చేశారు.స్వాగతించ దగినవే..సీఎం చంద్రబాబు నాయుడు సంతకాలు చేసిన ఐదు ఫైల్స్ స్వాగతించ దగినవేనని రాజకీయ విశ్లేషకులు టి లక్ష్మినారాయణ అన్నారు. డిఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయడం అంటే ఆర్థిక భారంతో కూడుకున్న అంశమే. నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుంది. ల్యాండ్ టైటిలింగ్ చట్టం అనేది దుర్మార్గమైంది. దీనిని రద్దు చేయాల్సిందే. ఎన్నోసార్లు ఈ విషయాన్ని స్పష్టం చేశాము. పింఛన్‌ల పెంపు కూడా ముసలి వారికి ఆసరాగా ఉంటుంది. మరికొంత పెంచి ఇచ్చినా మంచిదే. ప్రజల ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారుల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేయాలని ఎంతో కాలం నుంచి అడుగుతున్నామని, ఇది రైతుల పాలిట దుర్మార్గమైన చట్టమని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఇఏఎస్ శర్మ అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఈ చట్టాన్ని రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం ఎంతో మంచి నిర్ణయమన్నారు. మెగా డీఎస్సీ కూడా నిరుద్యోగులకు ఎంతో ఊరట ఇస్తుందన్నారు. పింఛన్‌ల పెంపు కూడా వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడేవారికి ఉపశమనం కలిగిస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్‌పై ఆచితూచీ అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు.సీఎంగా బాధ్యతల స్వీకరణఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.41 గంటలకు సచివాలయం మొదటిబ్లాక్‌లోని తన ఛాంబర్‌లో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సచివాలయంలోకి రాగానే సచివాలయ ఉద్యోగులు, ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు.